# మట్టికాళ్ల దేవతలు

## గోవిందు రామశాస్త్రి (1917 - 81)

**గో**రా శాస్త్రి అనే హ్రస్వనామంతో పరిచితులయిన గోవిందు రామశాస్త్రిగారు ఇంగ్లీషు తెలుగు నుడికారాలపై సమానమైన అధికారాన్ని సాధించిన ప్రజ్ఞాశాలి. ఆయన కొంతకాలం రైల్వేలోను, నేవీలోను ఉద్యోగం చేశారు. 1937 నుండి 1946 వరకు వీరి రచనలు వివిధ పత్రికలలో వచ్చాయి. 'స్వతంత్ర' పత్రికలో శాస్త్రిగారి 'వినాయకుడి వీణ' అన్న 'కాలమ్' చాల ప్రఖ్యాతి పొందింది. వారి తొలి రచనలలో 'హోప్' అన్నది మంచి కథానిక. 1946లో ఖాసా సుబ్బారావుగారి ఇంగ్లీషు స్వతంత్రలో గోరా శాస్త్రి గారు చేరారు. ఆయన 1948లో తెలుగు స్వతంత్ర ప్రారంభించినప్పడు శాస్త్రిని సంపాద కులుగా నియమించారు. గోరా శాస్త్రి తెలుగు రేడియో నాటికా రచనకు ఆద్యులు. వీరి 'ఆశ ఖరీదు అణా', 'సెలవుల్లో', 'ఆనంద నిలయం' చాల గొప్పవి. "స్వతంత్ర" పత్రిక ఆగిపోయిన తరువాత వీరు ఆంధ్రభూమి సంపాద కులుగా చాల సంవత్సరాలు పనిచేశారు. తెలుగు, ఇంగ్లీషు భాషలలో వీరి సంపాదకీయాలు ప్రశంస నీయాలు. నేటితరం, నిన్నటితరం రచయితలెందరినో వెలుగులోకి తెచ్చిన స్మరణీయుడు.

**అ**లా మూడు నెలలు గడిచాయి.

ఆనాటి ఉదయం....

ఉషారేఖలు గదిలోంచి తొంగిచూస్తున్నాయి. గదిలో దీపం గుడ్డిగా వెలుగుతోంది.

పక్కమీద నిర్మల నిద్ర నటిస్తోంది.

మెత్తని కాంతిరేఖలాగ వసంత్ గదిలో దూరాడు.

"నిర్మలా! ఇంగ్లీషులో ఒక సామెత ఉంది. కుక్కని ఉరితీసేముందు, దానిమీద ఒక నేరం మోపి మరీ ఉరితియ్యి అని".

నిర్మల కదలలేదు. కనుబొమ్మలు దగ్గరగా లాగింది.

"నిర్మలా! పిరికిపందలే ఆ సామెత ఆమోదిస్తారు. వాళ్లు ఆత్మభీరువులు. నేను ఈ కుక్కని ఉరితీయ తలుచుకున్నాను; కాబట్టి ఉరి తీస్తాను – అనే వారిదే గొప్ప హృదయం"

నిర్మల గోడవైపు మొహం తిప్పేసుకుంది.

"కాని నిర్మలా! నీచులే సత్యానికి భయపడతారు. కష్టాన్ని ఎదుర్కోటానికి ఒకటే మార్గం. ఆ కష్టంలో దూకాలి. అపవాదు తప్పించుకోడానికి ఒకటే మార్గం; అపవాదు నెత్తిన వేసుకోవాలి".

నిర్మల ఆపాదమస్తకం శాలువా కప్పేసుకుంది.

"నిర్మలా! కాలం కలిగించే మార్పుల్లో నీ అనుభవాలు వేరు. నువ్వు అందుకునే అంచులు వేరు. నేను చేరబోయే తీరాలు వేరు. కాని, ఒకటి నిశ్చయంగా చెప్పగలను. ప్రతి విషాద సంఘటన కూడా నన్ను జీవితంలో ఓ మెట్టు పైకెక్కిస్తుంది. ఆప్తులు హృదయంలో పొడిచిన ప్రతిపోటూ నా హృదయాన్ని గట్టిపరుస్తుంది... మంచిది, నీ పైశాచిక హృదయాన్ని

## ఆణిముత్యాలు

శివప్రళయ నాట్యం చెయ్యనీ".

వసంత్ గదివిడిచి బైటికొచ్చాడు. నక్షత్రాలు బల హీనంగా ఉన్నాయి. ఉదయ వాయువు చల్లగా తగిలి శరీరాన్ని పలకరిస్తోంది.

రోడ్డు మీదకొచ్చాడు. పక్కని కాఫీ హోటల్లోంచి సాంబారు వాసన, తిన్నగా ఆకాశం వేపు చూస్తూ నడుస్తున్నాడు.

మూడు మాసాలు ఆ తొమ్మండుగురూ ఒకే ఇంట్లో నివసించారు. తొమ్మండుగురూ తొమ్మిది పొలిమేరల్లో మనుషులు. మూడు జతల దంపతులు పోగా మిగిలిన వాళ్లు వసంత్, నిర్మల, వాసుదేవరావు.

కొన్ని లక్షల మంది అభాగ్యులు నివసించే ఆ మహా నగరంలో విచిత్రజీవులకీ చిత్రాతి చిత్ర సంఘటనలకీ

ఏం కొదువలేదు. అయినా ఒకరి సంగతి యింకొకరికి తెలీదు. తెలుసుకునే కుతూహలం ఏ ఒక్కరికీ జనించదు. ఎవరిజీతం వారిదే, ఎవరి సంఘటన వారిదే!

ఈ తొమ్మండుగురూ విచిత్ర జీవులు; ఒక్క యింట్లోనే వాళ్ళంతా ఉండడం ఒక చిత్రమైన సంఘటన.

జీవిత సమస్యే వారిని ఆ మహానగరానికి తీసుకొచ్చింది. జీవిత సమస్యే ఆ తొమ్మండుగుర్నీ ఒకచోట చేర్చింది. ఆ సంసార నౌకకి అందులో అయిదుగురు మొగాళ్ళూ తెడ్లువేస్తారు. ఆడవాళ్లు పడవలో కూర్చొని పరిసర సౌందర్యాలని తిలకిస్తారు.

కులాల్నీ మతాల్నీ దాటి, పరిసరాల్ని ఆక్రమించి, బంధువుల్నీ సంప్రదాయాల్నీ అతిక్రమించి, ఒక్కటే నగ్న సత్యం వారి ఎదుట పైశాచికంగా సాక్షాత్కరించింది... ఓ జీవిత సమస్య. బతకాలనే వాంఛ! ఊపిరీ పీల్చుకోవాలనే వారి వాంఛలో, తక్కిన వాంఛలకి తావులేదు. వారి హృదయంలో వేలవేలు వాంఛలు జనించవచ్చు. కాని అవన్నీ అనంతాకాశంలో నక్షత్రాల లాంటివి. రాత్రి మనని ఆనందంలో ఓలలాడించిన అనంతకోటి తారలూ, మనం అనుభవించిన తియ్యని కలలూ, సూర్యోదయం కాగానే చెదరిపోతాయి. చెరిగిపోతాయి. రాత్రి ఒక పెద్ద అబద్ధం, సూర్యోదయం మాత్రమే నిజం. జీవిత సమస్య సూర్యోదయంతో పాటు జనిస్తుంది. రాత్రి కలల్నీ, వాంఛల్నీ సమస్యల్నీ హరిస్తుంది.

పోగా అణాలు లెక్కపెట్టుకునే సత్యం మిగులుతుంది. రూపాయలు సంపాదించే సమస్య మిగులుతుంది.

అయినా వారికేం విచారం లేదు. సంతోషమూ లేదు. వాళ్ళ కాళ్ళు బురదలో, మురికి కాలవల్లో రోడ్డు దుమ్ములో ఉన్నా, వారి హృదయాలు, ఆలోచనలు, ఆశయాలు, నక్షత్ర లోకం దాటి, స్వర్గద్వారాలు దాటి, ఏవో నిరవధిక స్వప్న భూమల్లో సంచారం చేస్తాయి.

వాళ్లు సృష్టించిన సంసారం చూసి కారల్ మార్క్స్ ఎన్నో నేర్చుకోవాలి. వారు కల్పించిన వాతావరణం షెల్లీ, గాడ్విన్‌లకి ఆశ్చర్యం కలిగిస్తుంది. వారి భావాలకి బెర్నార్డుషా భయపడతాడు. వాళ్ల తలలు బద్దలు కొట్టుకునే సమస్యలు వింటే, బుద్ధభగవానుడికి మళ్లీ జ్ఞానోదయం కలుగుతుంది.

అయినా వారికీ రూపాయలు కావాలి. రూపాయలు ఎలా దొరుకుతాయనే బాధ వారినీ వేధిస్తుంది.

దేవతల్లో కూడా మూర్ఖులూ, ధూర్తులూ ఉంటారు. నిరంతర దేవత్వాన్ని మొయ్యడం దేవతకైనా కష్టమే. ఎప్పుడో, ఆయాసం కలిగి మూట దించుకుంటారు. తిరిగి మూట ఎత్తుకునే లోపల కొన్ని రాక్షసకార్యాలు చేస్తారు.

దేవతల్లో మట్టుకు మృగాలు గాంధ్రుమనవూ? అంటాయి. వారి హృదయాల్లో మృగాలు కూడా అప్పుడప్పుడు జూలువిదిల్చి భీకరంగా అరుస్తాయి. కాని, అవి దేవమృగాలనుకుంటారు సామాన్యులు. అరుపులు ఏవో దివ్య సందేశాలనుకుంటారు.

మూడు మాసాలు అలా గడిచాయి.

నడిచినడిచి చివరకి వసంత్ కాఫీహోటల్లో ప్రవేశించాడు. రేడియో సంగీతం, మధుర సంగీతం మహా

## చైతన్యం

**వా**గ్దానపు / వరాల వరదలో
కొట్టుకుపోతూ.. / నువ్వూ-నేను..
మరెందరో..
కలలు / కమ్మగా కావిలించుకొంటున్నాయ్..
రెండ్రూపాయలకే బియ్యం / అబ్బే.. ఉచితం..
గుమ్మం ముందుకే.. / ఏకంగా మీ నోటికే..
ఇదుగో.. / చీరె-సారె-పంచె / గోచీకే గతిలేదా!?
హన్నా!.. పట్టు గోచీలే ఇక..
చూడ్డానికి కలర్ టీవీ / ఆడపిల్ల పెళ్ళా..
ఏం భయం లేదు / చేసి పెడదాం / ప్రజలంతా
వెర్రి వెధవలని / ప్రజాస్వామ్యానికి
మాంచి నమ్మకం / ఐదేళ్ళూ నోట్లోకి పోని
దరిద్రపు నాయుడికి / ఐదేళ్ళకోసారి
కనిపించి-వినిపించే / కమ్మటి కబుర్లన్నీ
కలల్లా కావిలించుకొంటుంటే / ఆశలు
మళ్ళీ మళ్ళీ / చిగుర్లేస్తాయ్..
కావిలించుకొనే కలలే / కాటేస్తాయని తెలిసీ..
ప్రసూతి వైరాగ్యం లాగే / మళ్ళీ.. మళ్ళీ..
స్వారీ చేస్తుంటే / పళ్ళికిలించి
చూస్తున్నంతసేపూ.. అంతే.. / పళ్ళు బిగించి
చైతన్యపు జ్వాలల్లో / జ్వలిస్తేనే..
కలలు / నిజాలవుతాయ్.
స్వప్నాలు
సాకారం
అవుతాయ్..

-శ్రీనివాసరాజు

ప్రళయానికి శాంతినిస్తుందా?

అతనిలో ఏదో నీరసం ప్రవేశించింది. తనని చూస్తే తనకే భయమేసింది. తను ఏదో శక్తితో యుద్ధం చేసి ఓడిపోయినట్లు భావించాడు. తనిప్పుడు ఒంటరి. అసహాయుడు. నిముష నిముషానికి ఇన్ని ప్రగతి నిరోధక శక్తులతో యుద్ధం చెయ్యడానికతనికి శక్తిలేదు. ఓడిపోవడమే మంచిది. కాళ్లు బురదలో ఉన్నప్పుడు హృదయం ఆకాశంలో ఉండడం బుద్ధిహీనం.

వసంత్ సామాన్యుడు, సాధారణుడు. దేవతలు తమ దేవత్వాన్ని మరిచిపోతారంటే నమ్మలేదు. వారిలో మృగాలు గాండ్రుమంటే సహించలేడు.

అకస్మాత్తుగా అతనిలో ఏదో బెంగ, భయం, నిస్సహాయత ఆవరించాయి. ఆ నిముషంలో తనొక అల్పుడననీ, ఏ విధి శక్తి చేతిలోనో కీలు బొమ్మననీ భావించాడు.

ప్రార్థన చెయ్యాలనిపించింది. భగవంతున్నాడనే అనుమానం ఎక్కువైంది. నిజం. సర్వశక్తిమంతుడైన భగవంతుణ్ణి ప్రార్థించాలి. తండ్రీ, నేను శిశువును, బలహీనుణ్ణి. నన్ను కనికరించు. నాకు జీవితంలో శాంతి కావాలి. సమస్యలతో నన్ను దహించకు, అనుగ్రహించు అనాలనిపించింది. ఆ ఉదయ కాంతిలో, టేబిలు దగ్గర కాఫీ కప్పుల మధ్య, సాంబార్ వాసనల్లో అయ్యర్ల అరుపుల్లో, వసంత్ చిన్న హృదయం బాధతో మూలిగింది. కళ్లు చీకట్లు కమ్మాయి. దైవప్రార్థన చెయ్యాలనే కోర్కె బలీయమయింది.

ప్రయత్నించాడు. సుడులు తిరిగే పంచేంద్రియాలతోనూ ప్రార్థన చెయ్యాలని ప్రయత్నించాడు. లాభం లేక పోయింది. అతనిలో విశ్వాసం యేనాడో నశించింది. కోరుకుని, తనలో దైవభక్తి కాల్చేసి, ఒక్క అణువు కూడా లేకుండా ఏనాడో చేశాడు. దైవానికి ఎదురు తిరిగి, యింతకాలమూ జీవితానికి ఎదురీత యీదిన తను, యీనాడు ప్రార్థన ఎట్లా చెయ్యగలడు?

అతనిలోంచి ఏవోమాటలు వినబడ్డాయి. "మూర్ఖుడా! ఏనాడో నీ స్థానాన్ని నువ్వు నిర్ణయించుకున్నావు. బ్రహ్మాండమైన అవిశ్వాసంలో బతికావు. నీలోని ప్రతి రక్త కణమూ దైవాన్ని ధిక్కరిస్తుంది. నువ్వు ప్రార్థన ఎట్లా చెయ్యగలవు?"

"మరి ఎవర్ని ప్రార్థించను? ఏ విధి శక్తినో ప్రార్థించి భోరున ఏడవాలనే వాంఛాగ్ని నన్ను దహిస్తోంది!" అని మూల్గింది హృదయం.

"వాంఛని జయించు. లేదా అందులో మాడి నశించు అంతే... ప్రయత్నించు, ఏడవాలని నీకిప్పుడుంది; ఏడవగలవా?"

ఆ నిముషంలో చెయ్యగలిగింది ఒక్క చిరునవ్వు నవ్వడం మాత్రమే.

కాఫీ ముగించాడు. సిగరెట్టు తాగుతూ యిలా అనుకున్నాడు.. "మంచిది, ఏడవడం నాకేం అవసరం లేదు. దైవ విశ్వాసంతో కూడా నాకేం నిమిత్తం లేదు. విశ్వాసం లేనందుకు నేనేం విచారపడను. పిరికి తనం నాలో ప్రవేశించినందుకు నాకే ఆశ్చర్యంగా ఉంది. చిన్నప్పటినుంచీ అలవాటైన పని యిప్పుడు చెయ్యడానికి నాకెందుకు భయం కలగాలి?" కష్టాల్ని మొయ్యడమే నా నిత్య జీవితం. స్నేహితులు నన్నర్థం చేసుకోలేక

## రాలిపోయే వసంతాలు

**ఉ**షోదయం చిగురులు తొడుగుతూనే
అస్తమిస్తుంది.
ఆశలేని జీవితంలా
ప్రతీదినం దిగులుతో-
కొన్ని సంఘటనలు/ బహుదూరాలకు సాగిపోయిన
చెరిగిపోని సంతకాలవుతాయి.
మరికొన్ని అదృశ్యాన్ని నటిస్తాయి.
వెదకడం ప్రారంభమైనపుడే
నిప్పులు జ్వలిస్తాయి!
ఊహాతీత తీరంలోకి చేరుకోవడం
మనసున్న వాడికే సాధ్యం
చొరవతో నైజాన్ని ప్రదర్శించి
ఓర్పును దర్శించడం అంటే
నిస్సహాయతతో ఒంటరి పోరాటమే!
చిటికెడు వెలుగుల్నీ గుప్పెడు కలల్నీ
అరచేతిలో రెండు కళ్ళని అతికించి శోధనసాగిస్తే
ఎడారిలో నడుస్తున్న చీకటి
అడుగుల శబ్దం వినిపిస్తుంది.
ఎవరో నా లోపలి వ్యక్తి
విభిన్న పరిణామాల కొయ్యలకు వేలాడుతుంటాడు
కౌగిలిని అందించి
గుండెల మీద పాపాయిలా ఆడిస్తే తప్పా
శ్వాస ప్రారంభం కాదు
ఇంకా ఈ యాత్ర కొనసాగాలి
తెల్లవారే తూరుపుని
పచ్చని కాంతులతో వికసించడం చూడాలి!

**-మండాది గోపీనాథ్**

దూరంగా పోతారు. ఆప్తులు నన్ను విస్మ రిస్తారు. స్త్రీలు నన్నుపయోగించుకుని, కత్తితో హృదయం పెల్లగించి తింటారు... అయినా నేను బతకగలను. ఆప్తులూ, స్త్రీలూ, స్నేహితులూ, మీరులేని ఒక ఉన్నత జీవితాన్ని నేను ఏనాటికైనా సాధించి ఆనందం పొందగలను.

❖ ❖ ❖

వసంత్ హృదయంలో ఆరాటం ఇంకా తగ్గలేదు.

సాయంత్రం ఆరు గంటలకు ట్రామెక్కి తిన్నగ సరోజిని గారింటికి వెళ్ళాడు. అతడు చూసిన సంపూర్ణ మైన వ్యక్తి సరోజిని ఒక్కతేనని అతని నమ్మకం. నిండైన జీవితం గడిపి ఉన్న తన హృదయం సాధించుకున్న స్త్రీ మూర్తి ఆమె. ఆ కుటుంబ వాతా వరణంలో కొంత సేపు గడిపితే, శాంతి లభిస్తుందేమోనని ఆశించాడు.

ఆమె ఇచ్చిన టీ తాగాడు. గ్రామ ఫోను విన్నాడు; అమ్మాయిల సంగీతం, డాన్సు... ఏదీ సహాయకారి కాలేదు.

"మీరివాళ బాగులేదు. మీలో మీరే ముడుచు కుంటున్నారు. నేనేమైనా సహాయం చెయ్యగలనా?" అందామె.

వసంత్ సమాధానం చెప్పలేకపోయాడు.

"మిమ్మల్ని ఒకటి అడగాలనుకుంటున్నాను. బుద్ధ దేవుని చరిత్ర మీద నాటకం వ్రాసి పెడతారా? జననం మొదలుకొని, బోధి వృక్షచ్ఛాయలో జ్ఞానోదయం వరకు రాయాలి. మనమంతా కలిసి ప్రదర్శిద్దామని ఉంది".

సరోజినీదేవి గూడా అతడి విషాదాన్ని మరిచి పోయేటట్టు చెయ్యలేకపోయింది.

గృహోన్ముఖుడయాడు. మహానగరపు జనమంతా వీథుల్లోనే ఉన్నారా అనిపించింది. షాపులు, దీపాలు, రంగురంగుల కాంతులు, లాస్యశాలలు, పానీయాలు, స్త్రీలు, రంగురంగుల విలాసవతులు... అంతా ఆనందమే, ఉత్సాహమే. ఒక వసంతోత్సవం లాగుంది.

యిల్లు చేరాడు. తలుపువేసి ఉంది. గొళ్లెం వాయించాడు.

"ఎవరు వారు?" నిర్మల కంఠస్వరం.

"నేను వసంత్".

తలుపు తెరవబడింది. లోపల అడుగు పెట్టేసరికి, నిర్మల ఒక దూకుదూకి గోడ దగ్గరికి పారిపోయింది.

నిర్మల! బీచి షికార్ల నిర్మల! అనేక రహస్యాల నిర్మల! బరువుగా మేడమెట్లెక్కాడు.

రాత్రి యెనిమిది గంటలకి కాబోలు. భోజనానికి పిలిచారు. కొంచెం వాస్తవ ప్రపంచంలో కొచ్చాడు.

"నాకు ఆకలి లేదు. మీరంతా భోజనం చెయ్యండి"

ఎవరికీ బోధపడలేదు. లక్ష్మీదేవి మేడమీదకొచ్చి బ్రతిమాలింది. ఎంతో ప్రార్థించింది.

"మీ అభిమానానికి కృతజ్ఞుణ్ణి. మీరు వెళ్లండి. నాకాకలిలేదు".

వారంతా భోజనాలు చేశారు. వాసుదేవరావూ, వసంత్ కలిసి రోడ్డుమీద కొచ్చారు.

"ఉదయం నుంచీ నువ్వేమీ బాగులేవు. ఏదో సర్వస్వమూ పోగొట్టుకున్నట్టు దిగులు పడుతున్నావు. మన ప్రత్యేక విచారాల్నీ, విషాదాల్నీ, చుట్టుపక్కల వాళ్లమీద రుద్దకుండా పైకి ఆనందంగా తిరిగే వాళ్లలో నువ్వొకడవని అనుకుంటూ వొచ్చాను" అన్నాడు.

వసంత్ మాట్లాడలేదు.

రాత్రి డాబా మీద పక్కలు పరిచారు. "నాకు భయంగా వుంది. నా చెరోపక్కా ఎవరైనా పడుకోవాలి" అంది నిర్మల.

జానకి అందుకుంది. "ఎప్పుడూ లేని భయం నీకి వాళ్ళెందుకొచ్చిందీ? దొంగల భయమా? నీ దగ్గర ఎత్తుకు పోవడానికేముంది?

"దొంగలు కాదు. దొంగలొచ్చినా నాకేం భయం లేదు".

"మరి ఇంకేం భయం"

"ఏదో ఇంకో భయం. చాలా పెద్ద భయం" జానకి విసుగేసింది. నీ కర్మం అంటూ పడుకుంది. చివరకి నిర్మల శర్మగారి సహాయం వేడింది.

"శర్మగారూ! మీరు నా పక్క పడుకుంటారా? నాకు భయంగా ఉంది".

"నీ పక్క పడుకుందికి నాకెప్పుడు సంతోషమే" అన్నాడు శర్మ.

వసంత్‌కి ఆ రాత్రి నిద్రలేదు. హృదయం మండి పోతూంది. క్లియోపాత్రా మొదలు కృష్ణవేణి దాకా స్త్రీ జాతి అతని కళ్లముందు నాట్యం చేశారు. తన కళ్ళ ఎదురుగా కనబడే నక్షత్రాల వలెనే ఈ స్త్రీలు కూడా ఎన్నో illusions కల్పిస్తారు. తన మనస్సులో ఆలోచన లకీ యీ స్త్రీ జాతికీ, నింగిని వేలాడే ఆ శత సహస్ర నక్షత్రాలకీ, ఎక్కడో యే లోకాల్లోనే సంబంధం ఉం టుంది కాబోలు!

తెల్లవారింది. నక్షత్రాలు జోగిపోయాయి. చీకట్లు ఊగిపోయాయి. వసంత్ హృదయం తేలికయింది. మర్నాటి నుంచీ ఆ చిత్రమైన సంసారంలో చిత్ర విచిత్ర మైన మనుషులు ఎనమండుగురే అయ్యారు. ■